**కథ**

''పెళ్ళికి ము దే తల్లయ్యిందంటే.. ఇది ఎలాంటిదో తెలుస్తూనే వుంది.'

''అసలా కుమార్ ాడితోనే దీనికి కడుపొచ్చిందా.. లేక''

''కుమార్ కూడా అదే అన్నా . దీనికి బాధ్యుణ్ణి నేనేనని గ్యారంటీ ఏమిటీ అని'' ''కోర్టులో రుజువైతే వాడు లైపోవటం ఖాయం''

''వాళ్ళనాన్న అంత చేతకానివాడేంకాదు. పె బిజినెస్ మాగ్నెట్. కొడుకును చూస్తూ చూస్తూ ' ాం టిదాని'కిచ్చి పెళ్ళిచెయ్యడు''

''అయినా ఆ పద్మిని తండ్రికైనా బుద్ధు ాలి కదా. ఆ పద్మిని ఏదో ఆవేశంగా కోర్టు కెకి తే.. విత్‌డ్రా చెయ్యించాలి కదా''

''ప్రపంచంలో ఏ ఆడపిల్ల తండ్రీ తన ురు వును స్వయంగా తీసుకెళ్ళి గంగలో కలిపేసు డు. ఆ పద్మిని, తల్లీ దండ్రీ ఎంత చెప్పినా విన ట.

# ఎవరెలా పోతే నాకేం?

పైగా తల్లిదండ్రులతో తెగతెంపులు చేసుకొ వేరే వుంటోందట. కానీ ఆ చెడ్డపేరు మాత్రం ఆ తల్లి దండ్రులే మోయాల్సొస్తోంది.''

''పద్మినీ వస్తోంది, ఊరుకోండర్రా''

''ఏమీ తెలీని నంగనాచిలా ఎలా వస్తు ో? ఇలాంటిది వున్న ఆఫీసులో పని చెయ్యా టే నాకు చచ్చేంత సిగ్గుగా వుంది''

పద్మిని- వాళ్ళంతా మూగిన బల్లవైపు ి ారి చూసి తన టేబుల్ దగ్గరకు నడిచింది.

ఎవరికి వాళ్ళు ఏమీ జరగనట్టుగా మా ా లుగా నవ్వుల్ని మొహాలమీదకు ఎరువు తెచ్చే కొ న్నారు.

''కుమార్ ఈరోజు ఆఫీసుకు రాలే ు టబ్బా'' సూపరింటెండెంట్ గొంతు లంచ ్లో పద్మినికి విన్పించేలా మోగింది.

''పాపం, తలెత్తుకోలేనంత సిగ్గుతో చ పో తుంటే- ఇంకేం వస్తాడూ'' ఓ గుర్నాధం గొ ు కుమార్‌కు సానుభూతి నందించింది.

పద్మిని కారియర్‌లోని పదార్థాన్ని ఖీ చేస్తోంది.

''కలికాలమండీ, మగాళ్ళు సిగ్గుపడే రో ొ చ్చాయ్'' అంటోన్న సూపర్నెంటు ు సూటిగా- పదునుగా- చూపులకే శక్తుంటే ి పే సేలా చూసింది పద్మిని.

''ఆ..ఎవరెలా పోతే మనకేం'' అంటూ బ గబా మంచినీళ్ళు తాగేసి లంచ్‌బాక్స్ సర్దేశ ు

సూపర్నెంట్.

★ ★ ★

''ఎవరెలా పోతే మనకేం? అని ఊరుకుంటే కుదరదండీ- అలాంటిది మీ ఆఫీసులో పనిచేస్తూ వుంటే- మాకెలా వుంటుంది? మా మంగళసూత్రాల గట్టిదనం ఎంతకాలం నిలబడి వుంటుందీ. మాకైతే నమ్మకం లేదు. దాని విషయం మీ 'హెడ్ ఆఫీసు'కు రాసి దాన్ని ఉద్యోగంలోంచి పీకించేస్తారా లేక మీ ఆఫీసులో పనిచేసే మగాళ్ళ పెళ్ళాలమందరమూ కలెక్టరాఫీసులో ధర్నా చెయ్యాల్నా''

''దాన్ని ఉద్యోగంలోంచి తీయించటం కుదరని పని''

''దానికైనా సిగ్గుండక్కర్లేదూ, ఎవడితోనో కులకటం- ఎర్రగా బుర్రగా కాస్తంత ఆస్తీ వున్నాయని ఆ కుర్రాణ్ణి నానా యాగీ చేయటం- అవ్వ అవ్వ, తలెత్తుకు తిరగటమే. నాలాంటిదే తల్లి అయివుంటేనా ఏ రోకలితోనో దాన్ని చంపేసి లోకానికి ఇంత మేలు చేసివుందును'' సూపర్నెంట్‌తో అతని భార్య. ఇంటి దగ్గర ప్రతిరోజూ ఇదే టాపిక్.

సూపర్నెంట్‌కి బుర్ర హీటెక్కిపోతోంది.

''ఆ విషయం కాస్త ఆపుతావా'' చిరాగ్గా అన్నాడతను.

''ఏం, దాన్ని తిడుతుంటే మీకు చిరాకెక్కుతోందేం..'' ఆ అనుమానపు చూపునీ, ఆమె అర్ధోక్తిగా ఆపేసిన ప్రశ్ననూ మనసులోనే అర్థం చేసుకొన్న సూపర్నెంటు-

''ఆ..ఎవరెలా పోతే మనకేం?'' అని ''నువ్వు చేసిన పకోడీ నోట్లో వేసుకుంటే వెన్నలా కరిగిపోతుందనుకో'' అన్నాడు టాపిక్ మారుస్తూ.

★ ★ ★

''ఎవరెలా పోతే నాకేం అని అనుకొని వుండలేక పోతున్నాం తల్లీ, నేనూ మీ అమ్మా రోడ్డుమీదకు అడుగుపెడుతుంటే మావైపు చూపించే వేళ్ళనూ, వెటకారంగా నవ్వుకొనే నోళ్ళనీ ఎలా అదుపు చెయ్యగలం'' అంటున్న తండ్రి వైపు నిశ్శబ్దంగా చూసింది పద్మిని. పద్మినికిప్పుడు ఆరోనెల. వర్కింగ్ వుమెన్స్ హాస్టల్‌లో వుంటోంది.

''అలా ముంగిలా కూర్చుంటావేమే. అసలు నువ్వు పురిట్లో వున్నప్పుడు వచ్చిన పచ్చకామెర్ల రోగంతో పోయినా బావుణ్ణు'' శాపనార్థాలు పెడుతోంది తల్లి.

''వాడు పెళ్ళి చేసుకోనన్నప్పుడే గుట్టుగా అబార్షన్ చేయించేసుకోవే అని చిలక్కి చెప్పినట్టు చెప్పాను. వింటే ఈ బాధలుండేవి కాదుగదా. న్యాయం న్యాయం అంటూ కోర్టుకెక్కావ్- వాయిదాల మీద వాయిదాలు. వాడికేం దర్జాగా తిరుగుతున్నాడు.''

'ఎందుకు తిరగడూ? ఇంత పెద్దలోకం ఆడదానిదే తప్పని సపోర్ట్ చేస్తున్నప్పుడు, నువ్వు మగాడివి ఏం చేసినా చెల్లుతుందని వాడి ఛాతీని మరో రెండంగుళాలు ఉబ్బింపచేస్తున్నప్పుడు- కొవ్వు పట్టిన ఆడదానికి బుద్ధి చెప్పాల్సిందేనంటూ స్నేహబృందం తాళం వేస్తున్నప్పుడు- వాడు తోడేలులా మరింత రెచ్చిపోయి ఎందుకు తిరగడూ?' అని అడగాలనుకొంది.

ఇంతలో పద్మిని తండ్రి ''వాడెలా తిరిగితే మనకేంగానీ, నువు ఇంటికి వస్తానని ఉత్తరం రాసావుగదా ఆ విషయం చెపుదామనే వచ్చాను. ఇప్పటికే సగం చచ్చివున్నాం మేం. నిను తీసుకు వెళ్ళాలంటే మేం చావటానికి సిద్ధపడే తీసుకుపోవాలి. ఇంట్లో నీ వెనక ఇంకో ఆడపిల్ల వుందన్న విషయాన్ని మర్చిపోయి, నువ్వు తిరిగిన తిరుగుళ్ళకి ఫలితం నీ చెల్లెలు అనుభవించకుండా వుండాలనుకొంటే, నువ్వు మా ఇంటికి కాదుగదా- ఇంటి ఛాయలకు కూడా రాకు'' లేచి నిలబడ్డాడాయన. ఆయన వెనుకే అమ్మ. ఆయన వెళ్ళిపోతున్నాడు, సంఘం తన్నేసిన బంతిలా. బంతిని అనుసరిస్తూ వెళ్ళిపోయే ధూళిలా అమ్మ.

పద్మిని కళ్ళల్లో నీళ్ళెపుడో ఇంకిపోయాయి.

తన చదువూ- తన ఆలోచనా- తన భావాలూ- ఏవీ తనవి కావు- తన కోసం కాదు. ఎవరికోసమో, ఎవరి సుఖం కోసమో ముందే నిర్దేశించబడిపోయాయి.

ఆ నిర్దేశానుసారం తను వుండలేదుగాబట్టి తన కింద బాధ- ఇంతటి దుఃఖం- ఈ రంపపు కోత.

కడుపులో బిడ్డకు ఆకలేస్తోందేమో, పొట్టను చేత్తో నిమురుకుంటూ 'టిఫిను' చెయ్యలేదన్న విషయాన్ని గుర్తు చేసుకొందామె.

★ ★ ★

పెరిగిన విజ్ఞానశాస్త్రం 'ఆమె'కు న్యాయం చేసింది... డి.ఎన్.ఎ పరీక్షలు-

పద్మిని కడుపులోని బిడ్డకు తండ్రి 'కుమార్' అని తేల్చిచెప్పాయి.

అప్పటివరకూ రకరకాలుగా ఊహిం కొంటూ- తమ ఊహల్లో పద్మిని వ్యక్తిత్వాన్ని గాయను చేసి నంజేసుకొన్న ఆఫీసులోని హడా గాళ్ళంతా మ్రాన్పడిపోయారట. నరం లేని నా తిరగబడింది.

''కంగ్రాట్స్ పద్మినిగారూ'' అన్నాడు స ర్నెంటు.

''కంగ్రాట్స్ పద్మినీ, ఆడజాతి పరువును నిలబెట్టావమ్మా'' అంది సూపర్నెంటు పెళ్ళాం.

''మేకవన్నెపులి అని నేను ముందే అను కున్నానండీ ఆ కుమార్‌గాడు'' గుర్నాథం గొంతులోంచి హిపోక్రసీ మాటలు.

''పెళ్ళెప్పుడూ''

''బిడ్డ పుట్టాకనా. కొడుకు సమక్షంలో తల్లీ తండ్రీ వివాహం. ప్రెస్ వాళ్ళకి మంచి న్యూస్.''

పద్మిని తిరిగి నిశ్శబ్దంలోకి వెళ్ళిపోయింది. ఆమెకపుడు ఎని పించె.

ఎవరెలా పోతే నాకేం? అన్నట్టు ఈ సూక్తి తాను చేసుకుంటోంది గోడ గడియారం 'టిక్ టిక్' మంటూ.

★ ★ ★

''అదేమిటే, ఇంతా చేసి ఇపుడీ మాట'' ఆశ్చర్యంగా అడిగింది పద్మిని తల్లి.


''కీడెక్కి పోయేకాలం. అసలిది చచ్చిందనే కొన్నాను. పేపర్లో దీని విషయం చూసి పోనీలే అనుకుంటే కీడెక్కింద పొగరు'' అగ్గిమీద గుగ్గిలం అవుతున్నాడు తండ్రి.

''ఆ పిల్లాడు కూడా ఒప్పుకున్నాడు చేసు డానికి. ఏమయ్యిందే!''

''ఏమయ్యిందని కాదు.. ఏం కాలేదని అంటే బాగుండేది కదమ్మా, ఎంత నమ్మా అమ్మా. వాణ్ని నమ్మినట్టే నమ్మాను కదా వా ఆ నమ్మకంతోనే, మనసునర్పించినట్టు- శరీ అర్పించుకోలేదూ- నా శరీరాన్నే కేవలం కాపాడుకోవాలనుకొంటే- వాణ్ణి నా చుట్టూ తిప్పించుకొని, నా వెనుక వాడు పరుగె త్తుతూ తిరుగుతూ వుంటే- 'వీడే నా ప్రియుడ'ని మీ ముందుకు తీసుకొచ్చి నిల బెట్టి, మీ కష్టం ఖర్చును కాస్త తగ్గించి- నాకా నటన తెలీదు. అందుకే అంతటినీ అర్పించాను.

నమ్మకం ఎక్కువగా వుంటేనే కదా మోసం నేది. మోసపోతాననే స్పృహే వున్నట్టయితే 'ప్రేమే'మిటి? 'నటనే'కదా నాలో మిగిలే కేవలం ఓ వ్యక్తిని పెళ్ళాడటానికి 'ప్రేమ'ను న చాలా? నాకది తెలీకే నా నమ్మకాన్ని వాడికర్పి వాడు విషాన్ని మాటల్లో కక్కాడు. నాకు దెబ్బతగి లింది అనుకుని మందు రాయలేరూ! పిచ్చికుక్క కరిచింది అనుకుని వైద్యం చేయించలేరూ-

మీరు మాత్రం ఏం చేసారమ్మా, ఒంటరిగా వదిలేయలేదూ- మీ పరువు కోసం, మీ ప్రతిష్ట కోసం.''



నందచైతన్య

పద్మిని గుండెల్లో మండుతున్న ప్రశ్నలు ఒక టొకటే బైటపడ్డాయి.

''అసలా కుర్రాణ్ణి పెళ్ళాడకపోతే ఇదంతా ఎందుకు చేసినట్టు, ఈ గందరగోళం అంతా ఎందుకూ?''

''ఎందుకంటే ఆ వెధవ ఎంత నికృష్టుడో ఈ ప్రపంచానికి తెలియాలని. ఇలాంటి దరిద్రులకు భుజం తట్టకండిరా అని లోకంలో కొందరికైనా చెప్పాలని. అవసరమైతే పిచ్చికుక్కను తరిమిన ట్టుగా అలాంటివాణ్ణి చంపేయండి అని''

''వాణ్ణి చంపేస్తే ఏం కలిసొస్తుందీ, పెళ్ళీ పెటాకుల్లేకుండా ఇలాగే వుండిపోతావా, రేపొ ద్దుట నీకు పుట్టిన బిడ్డ సంఘంలో ఎలా తలెత్తుకు తిరుగుతుందనుకొన్నావ్?''

''నేను బ్రతకలేదూ. ఈమధ్య కాలాన మీరు పొడిచిన పోట్లకు తట్టు కొని, మీవల్ల రంపపు కోత భరించి, అలాగే మనసును రాయి చేసుకొని, మను షుల్ని శోధిస్తూ తప్పకుండా బ్రతుకు తుంది నా బిడ్డ'' పద్మిని తండ్రికిక కోపం ఆగలేదు. ''ఇదుగో, నీకిపుడే చెపుతున్నాను. జరిగిందేదో జరిగిపోయింది. ఆ కుర్రాడు కూడా జరిగిందానికి బాధపడుతున్నాడు. పాపం ఆ కుర్రాడి భవిష్యత్తు అంతా అంధకార బంధుర మైపోతుంది. పెళ్ళి చేసుకోకుండా వుంటే వాణ్ణి జైల్లో పెడతారు. పెళ్ళి చేసుకోకుండా నువు నీ చేతుల్తో నీ జీవితాన్ని చీకటి చేసుకోకు''

అరగంట నిశ్శబ్దంలో ఏం ఆలోచించుకుందో గానీ..''కుమార్‌తో నేను మాట్లాడాలి.. అపుడే పెళ్ళి'' అంది పద్మిని.

''ఏమిటే?'' ఆశ్చర్యంగా అడిగింది తల్లి.

''ఇన్నాళ్ళ నా బాధ కోసం కాదు, జీవితం నాశనమైపోతుందన్న భయంతోనే నన్ను పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నాడా లేక చేసిన తప్పు నకు పశ్చాత్తాప పడుతున్నాడా అన్న విషయం తెలుసుకోవడానికి మాట్లాడాలి!''

''...!''

''తెలుసుకుని ఏం చేస్తావ్?''

''అపుడే నిర్ణయించుకొంటాను పెళ్ళి విషయం''

★ ★ ★

''ఎవరెలా పోతే మనకేం?'' అంటున్నాడు సూపర్నెంట్ ఏదేదో వాగేస్తోన్న భార్యతో.

''ఇది ఊరా, అడవా.. ఛీ ఛీ ఛీ'' అంటోం దామె. ''ఎంత బాధననుభవించిందో ఆడకూ తురు.''

*